క్లుప్తంగా

నేడు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో 'వలంటీర్లకు వందనం'

క్రోసూరు: క్రోసూరు మండలంలోని వలంటీర్ల వందనం కార్యక్రమం శనివారం నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీఓ పి.శివరామయ్య శుక్రవారం తెలిపారు. ఉదయం 9 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పాల్గొని వలంటీర్లకు ప్రశంసాపత్రాలు, బ్యాడ్జీలు అందజేసి సన్మానించనున్నట్లు తెలిపారు. కావున పంచాయతీ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు, వలంటీర్లు తప్పక పాల్గొన్నాలని కోరారు.

డెంగీ అనుమానిత కేసు గృహ సందర్శన



సత్తెనపల్లి: ఫణిదం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నందిగామ గ్రామ సచివాలయాన్ని జిల్లా మలేరియా అధికారి రవీంద్ర రత్నాకర్ శుక్రవారం సందర్శించారు. గ్రామంలోని డెంగీ అనుమానిత కేస్ యొక్క గృహాన్ని సందర్శించి వారికి తగిన సూచనలు చేశారు. శుక్రవారం జరుగుతున్న ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బందికి, గ్రామ ప్రజలకు ఫ్రై డే డ్రై డే ప్రాముఖ్యత, ఆరోగ్య విద్య గురించి, దోమల నివారణకు దోమ తెరలను వాడుట గూర్చి ప్రజలకు ఆరోగ్య సలహాలను, సూచనలను చేశారు. కార్యక్రమం ఎంపీహెచ్ ఈఓ షేక్ ఎండీ ఖాదిర్, పి.వెంకట్రావు, సంపూర్ణదేవి, ఏఎస్ఎంలు, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

నేడు క్రోసూరు మార్కెట్ యార్డు సర్వసభ్యసమావేశం

క్రోసూరు: క్రోసూరు మార్కెట్‌యార్డు పాలకవర్గ సర్వసభ్యసమావేశం శనివారం ఉదయం 10.30 లకు జరుగుతుందని యార్డు సెక్రటరీ శంకరరెడ్డి శుక్రవారం తెలిపారు. సమావేశానికి యార్డు పాలకవర్గ గౌరవ అధ్యక్షులు, ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ముఖ్యఅతిథిగా పాల్గొంటారని శంకరరెడ్డి తెలిపారు. అదేవిధంగా యార్డు అధ్యక్షుడు ఈదాసాంబిరెడ్డి, వైస్ చైర్మన్ గార్లపాటిదాసు, పాలకవర్గ సభ్యులు హాజరుతారని తెలిపారు.

శంభులింగేశ్వరస్వామి ప్రతిష్ట మహోత్సవం

ముప్పాళ్ళ: మండలంలోని దమ్మాలపాడు గ్రామంలో వేంచేసియున్న శ్రీశంభులింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో స్వామి వారి ప్రతిష్ట మహోత్సవం శైవఆగమం ప్రకారమే నిర్వహించాలని ఏపీస్టేట్ ఎండోమెంట్ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారని ఏపీ ఆదిశైవసంఘం రాష్ట్ర అధ్యక్షుడు యనమండ్ర సత్యసీతారామశర్మ, ప్రధాన కార్యదర్శి పత్రి అనిల్‌కుమార్‌లు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. శ్రీ ఆంధ్ర రాష్ట్రీయ ఆదిశైవ అర్చక సంఘం విన్నపం మేరకు ఏపీ స్టేట్ ఎండోమెంట్ కమిషనర్ ఆదేశాల మేరకు విచారణ జరిపి నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎండోమెంట్ కమిషనర్‌కు సంఘం తరుపున బెల్లంకొండ నాగసాయిప్రసాద్, చందలూరివెంకటమల్లేశ్వరపవన్‌కుమార్, కారంచేటిశ్రీనివాసకుమార్, బెల్లంకొండసుబ్బారావు, మామిళ్ళపల్లి శ్రీనివాసమూర్తి, కొండకావూరిప్రేమ్‌కుమార్, కొడవటిగంటిపార్వతయ్య, హరినాథశర్మ తదితరులు ధన్యవాదాలు తెలిపారు.

బ్యాంకు సేవలపై రైతులకు అవగాహన



అమరావతి: బ్యాంకు కార్యక్రమాలపై, విధివిధానాలపై ప్రజలందరు అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని ఎస్‌బిఐ రీజనల్ మేనేజర్ విశ్వేశ్వరరావు, అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మల్లాది గ్రామంలో రైతులతో రాత్రి శిబిరం కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులనుద్దేంచి మాట్లాడుతూ బ్యాంకు అంటే కేవలం అప్పుల ఇవ్వడానికి ఏర్పాటు చేసిన సంస్థ కాదన్నారు. బ్యాంకులు ప్రజల ఆర్థిక స్థితిగతులను మెరుగు పరచడానికి దోహదపడతాయన్నారు. భారతీయస్టేట్‌బ్యాంక్ వారు ప్రజల జీవనంలో ఒక భాగంగా మిళితమైందన్నారు. ఈసందర్భంగా ఈనెలలో మల్లాది గ్రామంలో డ్వాక్రా గ్రూపులకు ఇచ్చిన రెండు కోట్లరూపాయల చెక్కును గ్రూపుల ప్రతినిధులకు అందజేశారు. కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ బి శివశంకర్, ఎన్‌పిఎ మేనేజర్ శ్రీనివాసులు, బ్రాంచ్ మేనేజర్ కిషోర్, క్రోసూరుమార్కెట్ యార్డు మాజీ చైర్మన్ వెంపా జ్వాలాలక్ష్మీనరసింహారావు, మల్లాది మాజీ సర్పంచ్ భవిరిశెట్టి హనుమంతరావు, గ్రామ పెద్దలు వెంపాపిచ్చయ్య, వాసు, ఫీల్డ్ అఫీసర్ అనిల్‌బాబుతో పాలు రైతులు, డ్వాక్రా గ్రూపుల సభ్యులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు తెలుసుకునేందుకే గ్రామోదయం

మాదల(ముప్పాళ్ళ): మండలంలోని మాదల గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామోదయం కార్యక్రమం శుక్రవారం జరిగింది. గ్రామంలోని ఎస్సీ, బీ.సీ, ఎస్టీ కాలనీలను సందర్శించి వారి సమస్యలను తెలుసుకున్నారు. అంగన్‌వాడీకేంద్రాలను తనిఖీ చేసి, ఆయా కేంద్రాల పరిధిలో పౌష్టికాహారలోపంతో ఉన్న వారి వద్దకు వెళ్లి వారికి అందిస్తున్న సేవలను తెలుసుకున్నారు. ఫ్యామిలీ పిజిషీయన్ వైద్యసేవలను పరిశీలించారు. గ్రామంలోని ఎస్‌డబ్ల్యుపీ కేంద్రాన్ని సందర్శించి ఎరువుల తయారీ విదానాన్ని పరిశీలించారు. గ్రామంలో చెత్త సేకరణ తీరును అడిగి తెలుసుకున్నారు. ఎస్‌డబ్ల్యుపీ కేంద్రంలో క్లాప్‌మిత్రలతో కలిసి అల్పాహారం చేశారు. అనంతరం వారిని సత్కరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎమ్.భవానిశంకర్, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ సైదా, ఎంపీటీసీ గోగులఅంజిబాబు, పీహెచ్‌సీ వైద్యులు జయకృష్ణ, హెల్త్ సూపర్‌వైజర్ పీటర్‌డానియేస్, ఈఓపీఆర్డీ రూపవతి, చిమటాశ్రీనివాసరావు, అంజిబాబు, కానాలపుల్లారెడ్డి, వెంకటరెడ్డి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

సత్తెనపల్లి: క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ప్రభుత్వం చేపట్టిన గ్రామోదయం కార్యక్రమంలో భాగంగా సత్తెనపల్లి మండలం గండ్లూరు గ్రామంలో శుక్రవారం మండల స్థాయి అధికారులు పర్యటించారు. గ్రామంలో ట్రాన్సిట్ వాక్ చేస్తూ క్లాప్ మిత్ర, ప్రజలతో ఫ్యామిలీ డాక్టర్, కిశోర బాలికలలో కలిగే రక్తహీనత, గర్భిణుల్లో రక్తహీనత, అంగన్‌వాడీ చిన్నారులు ఎత్తుకు తగ్గ బరువు, వయస్సుకు తగ్గ బరువుకు, ఆధార్ సీడింగ్, జాతీయ ఉపాధి హామీ పథకంలో కూలీల నమోదు వంటి కార్యక్రమాలు అమలు తీరుని అందరూ మండల స్థాయి అధికారులతో కలిసి ప్రజలను అడిగి



మాదలలో కాలనీవాసులతో మాట్లాడుతున్న తహసీల్దార్ భవానిశంకర్, అధికారులు



గండ్లూరులో గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ సత్యనారాయణ

తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జీవీ.సత్యనారాయణ, తహసీల్దార్ కె.నగేష్, ఈఓపీఆర్డీ దయాసాగర్, ఫణిదం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ యు.శ్రీలక్ష్మీ కవిత, గృహ నిర్మాణ శాఖ ఏఈ సుబ్బారావు, తదితరులు ఉన్నారు.

ఊటుకూరు(క్రోసూరు): మండలంలోని ఊటుకూరు గ్రామంలో గ్రామోదయం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి పద్మశ్రీ, ఇన్‌చార్జి ఎంపీడీఓ పి.శివరామయ్య, తహసీల్దార్ డి.శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా గ్రామంలో అన్ని వీధులు పరిశీలించారు. ఈ సందర్భంగా నాడు నేడు పథకంలో ఎస్సీకాలనీలో రూ.5లక్షల నిధులతో నిర్మిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. కిషోరబాలికలకు రక్తహీనతపై అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాన్ని పరిశీలించడం జరిగింది. అదేవిధంగా గ్రామంలో జరుగుతున్న మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పనుల పురోగతి పరిశీలించడం జరిగింది. కూలీల హాజరశాతాన్ని చూసేందుకు క్షేత్ర స్థాయిలో చూడడం జరిగింది. గ్రామంలోని ఎంపీపీ



ఊటుకూరులో జరిగిన గ్రామోదయంలో హౌసింగ్ లేవుట్లు పరిశీలిస్తున్న అధికారులు

పాఠశాల నాడునేడు పనులను పరిశీలించడం జరిగింది.అదేవిధంగా క్లాప్‌మిత్రలతో బ్రేక్ ఫాస్ట్ చేసారు. ఊటుకూరు గ్రామంలోని వెల్త్ వెల్‌నెస్ సెంటర్‌ను పరిశీలించారు. అదేవిధంగా గ్రామంలోని జగనన్న కాలనీ లేవుట్లను పరిశీలించి నిర్మాణాలు వేగవంతం చేయాలని లబ్ధిదారులను కోరారు. ఊటూకూరులో హౌసింగ్ ఏఈ వెంకట్రావు, ఏఎస్ఎం ఏ.లక్ష్మీ, ఎంఎల్‌హెచ్‌పీ మాభులా, హెచ్‌వి.నాగరాజకుమారి, పంచాయతీ కార్యదర్శి మహబూబ్‌సుభాని, సచివాలయ సిబ్బంది, ఐసీడీఎస్ క్రోసూరు సెక్టార్ సూపర్‌వైజర్ మాధవి, అంగన్‌వాడీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

రేపటి తరానికి మీరే నాయకులు

- జూన్ 7న సీఎం నియోజకవర్గానికి రాక
- ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

అచ్చంపేట: రేపటి తరానికి మీరే నాయకులు..మీకు కేటాయించిన ప్రతి ఇంటిపై మీకు తప్ప ఎవ్వరికీ అవగాహన ఉండదు.. ప్రతి వలంటీరు సేవాభావంతో, సైనికుల్లా పనిచేయాలి.. బాగా పనిచేసిన వలంటీరుకు ప్రభుత్వ గుర్తింపు ఖచ్చితంగా ఉంటుందని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. వలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన వలంటీర్లకు సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వైఎస్సార్ మండల కన్వీనర్ చిల్కా చంద్రయ్య అధ్యక్షత వహించారు. కులాలు, మతాలు, పార్టీలు చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాల్సిన బాధ్యత వలంటీర్లపై ఉందన్నారు. వలంటీర్ల వ్యవస్థపై దేశంలోని అన్ని రాష్ట్రాలు ఆరా తీస్తున్నాయన్నారు. అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ ముందుందన్నారు. గ్రామ వలంటీర్లకు ప్రభుత్వ పథకాలపై ఉన్న అవగావన మరెవ్వరికీ ఉండదన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. చంద్రబాబు వస్తే అన్ని సంక్షేమ పథకాలు ఆగిపోతాయని ప్రజలకు వివరించాలన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ అధికారంలోకి వస్తేవనే వలంటీర్ల మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. ఎవరికైన వైద్యం అవసరమైతే వలంటీర్లే ఆరోగ్యశ్రీ వసతి ఉన్న వైద్యశాలలకు పంపించాలన్నారు. మండలానికొక పీహెచ్‌సి, గ్రామాని



వలంటీర్లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే శంకరరావు

కొక హెల్త్ సెంటర్‌ను ఏర్పాటుచేసి నిరంతరం వైద్య సేవలు అందిస్తున్న ప్రభుత్వం వైస్సార్ సీపీదన్నారు. అచ్చంపేట మండలంలో ఇద్దరికి సేవ వజ్ర అవార్డులు, 5గురికి సేవారత్న అవార్డులు, 272 మందికి సేవామిత్ర అవార్డులు వచ్చినట్లు చెప్పారు. అవార్డులు సాధించిన ప్రతి వలంటీరును ఎమ్మెల్యే దుశ్శాలువాలు, మెడల్స్, ప్రశంశాపత్రాలు ఇచ్చి సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తుమ్మా విజయప్రతాప్‌రెడ్డి, సర్పంచ్ కంబాల వీరబాబు, ఉప సర్పంచ్ షేక్ జాని, వైస్ ఎంపీపీ గంగసాని బాబు, తెల్లమేకల నాగరాజు, ఎన్జీ రంగా వ్యవసాయ యుబానివర్శిటీ మాజీ డైరెక్టర్ నెల్లూరి చంద్రబాబు, జిల్లా బీసీసెల్ కన్వీనర్ సాతర్ల శ్రీనివాసరావు, మార్కెట్ యార్డు డైరెక్టర్స్ మేకల శ్రీనివాసరావు, ఆకుల కోటేశ్వరరావు, సొసైటీ చైర్మన్ రామిశెట్టి రంగయ్య, మాజీ చైర్మన్ తుమ్మా చిన్నపరెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ సిహెచ్‌ఎ స్వార్కే సాయిరెడ్డి, సచివాలయాల కన్వీనర్ రామకృష్ణ, తాళ్లచెరువు సర్పంచ్ కిక్కురు అర్లారెడ్డి, ఎంపీటీసీలు గోపు అంతోనిరెడ్డి పాల్గొన్నారు.

క్రోసూరులో ఫ్యామిలీ డాక్టర్ సేవలు



క్రోసూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం ప్రతి ఇంటికీ వైద్యసేవల అందించేందుకు ఏర్పటు చేయడం జరిగిందన్నారు. ప్రజలు ఫ్యామిలీ డాక్టర్ సేవలు సద్వినియోగపరుచుకోవాలని మండల ప్రత్యేక అధికారి పద్మశ్రీ తెలిపారు. శుక్రవారం క్రోసూరులోని చెంచుకాలనీలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మండల ప్రత్యేక అధికారి, ఇన్‌చార్జి ఎంపీడీఓ పి.శివరామయ్య సందర్శించారు. అక్కడ డాక్టర్ బాలఅంకమ్మబాయితో కొద్దిసేపు మట్లాడారు. హాజరైన ఓపీలతో ఆమె మాట్లాడి ఫ్యామిలీ డాక్టర్ ఏవిధంగా ఉందని అడిగారు. మంచి వైద్యం లభిస్తుందా, ఏమైనా సమస్యలున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా రోగులు మాట్లాడుతూ ఇంటివద్దకు వచ్చి వైద్యం చేయడం బాగా ఉందని చెప్పారు. 81 మంది రోగులను వైద్యపరీక్షలు చేసి మందులు అందచేయడం జరిగింది. కార్యక్రమంలో ఏఎస్ఎం హైమావతి, సూపర్‌వైజర్ రామకోటమ్మ, ఆశ వర్కర్లు చంద్రిక, పావనిలు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నసంతర్పణ



సత్తెనపల్లి: పట్టణంలోని 17వ వార్డు వడ్డవల్లిలో గల మాతృశ్రీ మొల్లమాంబ వృద్ధుల ఆశ్రమం నందు హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కంచర్ల బుల్లిబాబు తల్లి కీర్తిశేషులు కంచర్ల కోటి రత్నం పదవ వర్ధంతి సందర్భంగా శుక్రవారం వృద్ధులకు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కంచర్ల బుల్లిబాబు మాట్లాడుతూ అమ్మను మించిన దైవం లేదని, ప్రతి స్త్రీలో అమ్మని చూడాలని, ప్రతి వ్యక్తిలో దైవాన్ని చూడాలని అప్పుడే అమ్మ ఆశీస్సులు ఉంటాయన్నారు. ముదిమి వయసులో తల్లి దండ్రులకు చేసే సేవ వలన ఎన్నో జన్మల పుణ్యఫలం లభిస్తుందని, వృద్ధులకు చేసే సేవ కూడా తల్లిదండ్రుల సేవ లాంటిదని అందువలన ఫౌండేషన్ ద్వారా కొన్ని ప్రాంతాలలో ఉన్న వృద్ధుల ఆశ్రమాలలో నెలలో కనీసం అన్నసంతర్పణ, వస్త్ర దానం, ఉచిత వైద్య శిబిరాలు, నిర్వహిస్తూ వారిలో తమ తల్లిదండ్రులను చూసుకో వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు సోమశేఖర్, సురేష్, ఆశ్రమ నిర్వాహకుడు ఆరేపల్లి ఏడుకొండలు, గణేష్ శ్రీనివాస్, తది తరులు పాల్గొన్నారు.

నీటి నిల్వలు దోమలకు పుట్టినిల్లు

- పల్నాడు జిల్లా మలేరియా అధికారి రవీంద్ర రత్నాకర్
- సత్తెనపల్లి వడ్డవల్లి ఏరియాలో ఇంటింటి పర్యటన

సత్తెనపల్లి: నీటి నిల్వలు దోమలకు పుట్టినిల్లు అని, ఇంట్లో, ఇంటి బయట పరిసరాల్లో నీటి నిల్వ లేకుండా చూసుకోవాలని పల్నాడు జిల్లా మలేరియా అధికారి కె.రవీందర్ రత్నాకర్ అన్నారు. ఫ్రైడే డ్రైడేలో భాగంగా సత్తెనపల్లి పట్టణంలోని వేంగళరెడ్డి నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలోని 15వ సచివాలయం వడవల్లి ఏరియాలోని వివిధ ప్రాంతాల్లో శుక్రవారం ఇంటింటికి తిరిగి ఫ్రైడే డ్రైడే కార్యక్రమం జరిగే తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల వల్ల కీటక జనిత వ్యాధులైన మలేరియా, డెంగీ, చికెన్ గునియా, మెదడువాపు, బోదకాలు వ్యాధి, మొదలైన వ్యాధులు వ్యాప్తి చెందుతాయన్నారు. ప్రజలు నీటి వలన అప్రమత్తంగా ఉండాలని, ప్రతి వారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో సచివాలయ ఆరోగ్య సిబ్బంది,



పట్టణంలో ఇంటింటికి అవగాహన కల్పిస్తున్న పల్నాడు జిల్లా మలేరియా అధికారి రవీంద్ర రత్నాకర్

శానిటరీ సిబ్బంది, మలేరియా సిబ్బంది పాల్గొని ఇంటింటికి తిరిగి దోమలు వృద్ధి చెందకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజల యొక్క భాగస్వామ్యం తప్పనిసరి అన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సత్తెనపల్లి పట్టణ మలేరియా సబ్ యూనిట్ హెల్త్ సూపర్వైజర్లు బి. రోశయ్య, వై.రాజేష్ పాల్, హెల్త్ అసిస్టెంట్ షేక్.షరీఫ్, హెల్త్ సెక్రటరీ కె.అంజలీదేవి, ఆశ కార్యకర్త సిహెచ్ ప్రమీల, ఉన్నారు.

ఎంపీటీసీల సహకారంతో మరింత అభివృద్ధి

ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

అచ్చంపేట: మండలంలో ఎంపీటీసీలు, సర్పంచ్‌ల సహకారంతో మరింత అభివృద్ధికి బాటలు వేయనున్నట్లు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ భూక్యా రజనీకృష్ణానాయక్ అధ్యక్షతన శుక్రవారం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అన్ని రకాల నిధులను గ్రామాల స్థాయిని బట్టి అభివృద్ధి చేసేందుకు ఎంపీటీసీలకు కేటాయించడం జరుగుతుందన్నారు. మండలంలో కృష్ణానది తీర గ్రామాలకు సీనరేజి రావడం జరుగుతుందని వాటినికి కూడా గ్రామాల అభివృద్ధికే కేటాయిస్తామన్నారు. ఓటర్ల జాబితాలలో ఓటర్లకు ఆదార్‌కార్డుల అనుసంధానం త్వరితగతిన పూర్తి చేయవలసినదిగా తహసీల్దారు పద్మాదేవిని ఆదేశించారు. డికే పట్టాలు కలిగి ఉన్న భూములకు పట్టాదారు పాసుపుస్తకాలు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

ఇవ్వాలన్నారు. గ్రామాల నుంచి వచ్చే వారికి అందుబాటులో ఉంటు మెరుగైన సేవలు అందించాలని అధికారులను కోరారు. గ్రామాల్లో జలజీవన్ మిషన్‌ద్వారా ప్రతి గ్రామానికి మంచినీళ్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. గత మూడు నెలల కాలంలో శాఖలవారీగా చేసిన అభివృద్ధిని ఆయాశాఖల అధికారులు వివరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తుమ్మా విజయప్రతాప్‌రెడ్డి, అన్ని శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వృద్ధుని మృతదేహం లభ్యం

అమరావతి: మండల పరిధిలోని నరుకుళ్ళపాడు గ్రామంలో ఐదు రోజుల క్రితం అపస్మారక స్థితిలో ఉన్న గుర్తుతెలియని వృద్ధుని మృతదేహాన్ని గ్రామస్తులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు 108లో చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించడం జరిగింది. ఈక్రమంలో గురువారం తీవ్రమైన గుండెనొప్పితో వృద్ధుడు మరణించడం జరిగింది. వృద్ధుని గురించి తెలిసిన వారు :9440796217,9492707624 నంబర్లకు సమాచారం ఇవ్వాలని సీఐ తెలిపారు.



తుళ్లూరు మండలం వెంకటపాలెంలో పేదలకు ఇళ్ల స్థలాలు, టిడ్కో గృహాల పంపిణీకి శుక్రవారం విచ్చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఆత్మీయ స్వాగతం పలుకుతున్న ఎమెల్యే నంబూరు శంకరరావు

ఉపాధిపనుల్లో 80 శాతం ఎస్సీ, ఎస్టీలకు భాగస్వామ్యం కల్పించాలి

జిల్లా నీటియాజమాన్యసంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జోసఫ్‌కుమార్

నకరికల్లు: ఉపాధిహామీపనుల్లో 80 శాతం ఎస్సీ, ఎస్టీకూలీలకు పనికల్పించాలని జిల్లా నీటియాజమాన్యసంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జోసఫ్‌కుమార్ ఆదేశించారు. మండలంలోని పలుగ్రామాల్లో జరుగుతున్న ఉపాధిహామీ పథకం పనులను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేచవరం, రూపెనగుంట్ల, గుండ్లపల్లి గ్రామాల్లోని మంచినీటి చెరువులు అమృత్ సరోవర్ క్రింద ఎంపిక చేసినట్లు తెలిపారు. చెరువుల చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు, పూలమొక్కల పెంపకంతో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. త్వరలో రాష్ట్ర, కేంద్రబృందాలు వచ్చి అమృతసరోవర్ పథకం ద్వారా చేపట్టిన పనులను పరిశీలించే అవకాశం ఉందన్నారు. గుండ్లపల్లి గ్రామంలో కూలీలను ఉద్దేశించి మాట్లాడుతూ రూ. 272లు కూలీ వచ్చే విధంగా పనిచేయాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీల్లో 20 శాతం మందికి మాత్రమే పనికల్పించడాన్ని గుర్తించారు. అనంతరం స్థానిక



ఉపాధికూలీలతో మాట్లాడుతున్న జిల్లా నీటియాజమాన్యసంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జోసఫ్‌కుమార్

ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధాహామీ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ మండలంలో ఎస్సీ, ఎస్టీలు 2వేల కుటుంబాలు ఉండగా కేవలం 500 కుటుంబాలకు మాత్రమే పనికల్పిచడంపై కారణాలు అడిగితెలుసుకున్నారు. ఉపాధిహామీపనుల్లో 80 శాతం ఎస్సీ, ఎస్టీల భాగస్వామ్యం ఉండాలన్నారు. సిబ్బందికి పలుసూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బండి శ్రీనివాసరెడ్డి, ఇన్‌చార్జి ఏపీడీ నారాయణ, ఏపీఓ రామకృష్ణ, టీఏ గోపికృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్లు

సత్తెనపల్లి: పట్టణ పరిశుభ్రతను దృష్టిలో పెట్టుకొని పర్యావరణ పరిరక్షణకు ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్లు దోహదపడతాయని ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చల్లంచర్ల సాంబశివరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు సత్తెనపల్లి పురపాలక సంఘం ఆధ్వర్యంలో మేరీ లైఫ్ - మేరా స్వచ్ఛ నగర్ (రెడ్యూస్- రీ సైకిల్ -రియూజ్)(ఆర్.ఆర్.ఆర్.) పురస్క రించుకొని శుక్రవారం పట్టణంలోని 13,14 వార్డులకు సంబంధించి 13వ సచివాలయ కార్యాలయంలో ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్ ప్రాముఖ్యతను తెలియపరచే కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇళ్ళల్లో నిరుప యోగంగా ఉన్న దుస్తులు, బూట్లు, చెప్పులు, టోపీలు, పరుపులు, బెడ్ షీట్లు, దుప్పట్లు, పుస్తకాలు, బ్యాగ్ లు, పిల్లలు ఆడుకునే బొమ్మలు, సైకిళ్ళు, చెక్క కుర్చీలు, ఇనుప కుర్చీలు, టేబుల్స్, చెక్క మంచాలు, ఇనుప మంచాలు, ఎల్కక్ట్రానిక్ పరికరాలు, తదితర వస్తువులను ఈ సెంటర్‌కు అందిస్తే వారు వాటి అవసరం ఉన్న వాటిని ఇతరులకు అందచేస్తార న్నారు.కమిషనర్ కొలిమి షమ్మి మాట్లాడుతూ ఆరార్‌ఆర్ సెంటర్లను పుర ప్రజలందరూ వినియోగించు కోవాలన్నారు. మీకు దగ్గరలో ఉన్న వార్డు సచివాలయం లో రీయూజ్ లేదా రీసైకిల్ చేయగల వస్తువులను అందించాలని కోరారు. పర్యా వరణాన్ని దృష్టిలో పెట్టుకొని సచివాల యంలో ప్రత్యేకంగా మహిళ సెక్రటరీలు వారి నైపుణ్యంలో భాగంగా ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్ యొక్క ప్రాముఖ్యతను చూపరులకు రంగులతో ఉట్టిపడేలా, ఆలోచింప చేసేలా రంగులతో తీర్చిదిద్దారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు గడ్డం శ్రీలత, సెగ్గెం పద్మావతి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ విజయ సారథి, షఫీ, నాయకులు గడ్డం వెంకటేశ్వర్లు, సెగ్గెం వెంకటేశ్వర్లు,పెద్దింటి వెంకటేశ్వర్లు(చిట్టి), చెంచిరెడ్డి, సచివాలయాల పర్యావరణ సెక్రటరీలు లక్ష్మి ప్రసన్న, తులసి, సరిత, సుధారాణి, వంశీ, గౌరీ శంకర్,ప్రదీప్ సిబ్బంది, కొండలరావు,పాల్గొన్నారు.

నకరికల్లు: పర్యావరణ పరిరక్షణలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని అవార్డు సంస్థ కో ఆర్డినేటర్ ఎం.సుధాకరరావు సూచించారు. మండలంలోని అటవీప్రాంతంలో గల ఉదయ్‌నగర్‌కాలనీలో పర్యావరణ పరిరక్షణకు అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. అటవీప్రాంతంలోని చెట్లను నరకకుండా రక్షిస్తామని, మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచుతామని, ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిస్తామని ప్రజలచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాబార్డు వారి ఆర్థికసహాయంతో అవార్డు సంస్థ ఆధ్వర్యంలో మాతోట పథకం అమలవుతుందని అన్నారు. మిషన్‌లైఫ్ కార్యక్రమంలో భాగంగా పర్యావరణాన్ని కాపాడడం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో అవార్డు సంస్థ సభ్యులు పద్మావతి, పాపారావు, భానుప్రకాష్, ప్రకాష్, ఉదయ్‌నగర్ వాసులు పాల్గొన్నారు.



పట్టణంలోని 13వ సచివాలయంలో ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్ ప్రారంభంలో చల్లంచర్ల, కమిషనర్



పర్యావరణ పరిరక్షణకు ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అవార్డు సంస్థ కో ఆర్డినేటర్ సుధాకరరావు

ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్‌గా డాక్టర్ లక్ష్మణ్ రావు

సత్తెనపల్లి: పట్టణంలోని ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్‌గా పిల్లల వైద్యునిపుణుడు డాక్టర్ లక్ష్మణరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ సూపరిండెంట్‌గా పని చేసిన డాక్టర్ ఈటిపోగు వెంకట్రావు పదోన్నతి పై ప్రకాశం జిల్లా ఒంగోలు ప్రభుత్వ వైద్యశాలకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో సీనియార్టీ ప్రకారం పిల్లల డాక్టర్ లక్ష్మణరావును సూపరిండెంట్‌గా నియమించడంతో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఏరియా వైద్యశాల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సూపరిండెంట్ డాక్టర్ లక్ష్మణ్‌రావును పూలమాలలు, దుశ్శాలువాలతో సత్కరించారు. వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యుడు కొత్త రామకృష్ణ మాట్లాడుతూ సేవా భావంతో అందరినీ కలుపుకుని పోయి మంచి వాతావరణంలో వైద్యశాలను తీర్చిదిద్దాలని, అభివృద్ధిలో కూడా మొదటి స్థానంలో ఉండాలని కోరారు. వైద్యశాల అభివృద్ధి కమిటీ డైరెక్టర్ డాక్టర్ ఎస్ రాజమోహన్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ లక్ష్మణరావు బాధ్యతాయుతంగా సేవా



సూపరింటెండెంట్‌డాక్టర్ లక్ష్మణరావును సత్కరిస్తున్న అభివృద్ధి కమిటీ సభ్యులు

భావంతో పని చేయాలని కోరారు. సూపరిండెంట్ డాక్టర్ లక్ష్మణరావు మాట్లాడుతూ వైద్యశాల అభివృద్ధి కమిటీ ఎంతో సేవా భావంతో పని చేస్తోందని, తాను ఎన్నో రకాలైన వైద్యశాలల్లో పనిచేశాను కానీ ఇక్కడ ఉన్న అభివృద్ధి కమిటీ చూపించే చొరవ ఎక్కడ చూడలేదని కొనియాడారు. కార్యక్రమంలో వైద్యశాల ఆర్ఎంఓ శోభారాణి, ఏఓ.భవాని, నర్సింగ్ సూపరిండెంట్ రాధ, వైద్యులు, స్టాఫ్ నర్సులు, తదితరులు, ఉన్నారు.

టెన్త్ ప్రతిభావంతురాలు వైష్ణవికి ప్రోత్సాహం

సత్తెనపల్లి: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో విద్యనభ్యశించిన సముద్రాల వైష్ణవికి ఇటీవల పదవ తరగతి పరీక్షల్లో 567 మార్కులు సాధించి ప్రతిభ చూపింది. ప్రతిభా వంతురాలికి 24వ వార్డు కౌన్సిలర్, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు అచ్యుత శివప్రసాద్ విద్యార్థిని వైష్ణవికి కౌన్సిలర్‌గా వచ్చే తన రెండు నెలల గౌరవ వేతనాన్ని పారితోషికంగా శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా అచ్యుత శివప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులను ప్రోత్సహించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. గతంతో పోలిస్తే కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు



పనిచేస్తున్నాయన్నారు. ఈ ఏడాది పదవ తరగతి పరీక్ష ఫలితాలే అందుకు నిదర్శనం అన్నారు. కార్యక్రమంలో వైఎస్‌ఆర్ సీపీ నాయకులు గాత్రం కోటేశ్వరరావు, అవ్వారు లక్ష్మణ, మామిడి విజయ్ కుమార్, జవంగుల సాయి మహేష్, గుడిపుడి నాగేశ్వర రావు, దామెర్ల ప్రసాద్, మోటమర్రి వేణు, అల్లూరి వీరయ్య, ఉట్ల చంద్ర, మరియన్న, మాటూరి మణికంత, పులిపాటి శ్రీను, వలనుకొండ శ్రీను, సముద్రాల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
(సత్తెనపల్లి, పెదకూరపాడు)
99516 02950
Office mail : sakshigntadvt@gmail.com